https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 9
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం / సెప్టెంబర్ 29 / 2022
https://vijayamdaily.com



## నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

- రూ. 1.80 కోట్లతో నిర్మించనున్న సిసి
- డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని మంత్రి
- సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరంలో పలు డివిజన్ లలో రూ.1.80 కోట్లతో నిర్మించనున్న సి.సి

**ఖమ్మం కార్పోరేషన్, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్బుధవారం శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరంలోని 16వ డివిజన్ దంసలాపురంలో రూ.45 లక్షలు, 18వ డివిజన్ సీతారామ నగర్ నందు రూ. 45 లక్షలు, 23వ డివిజన్ ముస్తఫా నగర్ నందు రూ. 45 లక్షలు, 55వ డివిజన్ బ్యాంక్ కాలనీ మొత్తం రూ.1.90 కోట్లతో నిర్మించనున్న సి.సి డ్రెయిన్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులువద్దిరాజు రవిచంద్ర, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, కార్పొరేటర్లు మోతారపు శ్రావణి, మేడారపు వెంకటేశ్వర్లు, మక్బూల్, మందడపు లక్ష్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణ లాల్, మున్సిపల్

- మిగతా 2లో

## సామాన్యుని చేతిలో వజ్రాయుధం
# సమాచార హక్కు చట్టం

- ప్రతి ఒక్కరు కోరిన సమాచారాన్ని తీసుకునే అవకాశం ఉంది
- సమాచార హక్కు చట్టంపై ప్రజలు మరింత చైతన్యకల్గి ఉండాలి
- దరఖాస్తుదారుడికి 30 రోజుల్లో సమాచారం ఇవ్వాల్సిందే
- దరఖాస్తుదారులను బెదిరిస్తే క్రిమినల్ కేసులే
- విలేకర్ల సమావేశంలో రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్
- ఖమ్మంలో పలు సమస్యలపై విచారణ చేసిన కమీషనర్




**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** సమాచార హక్కు చట్టం సామాన్యుని చేతిలో వజ్రాయుధం లాంటిదని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్ అన్నారు. బుధవారం డిపిఆర్ సి భవనంలో ఖమ్మం జిల్లా కేంద్రంగా సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగిన పౌరులు, పౌర సమాచార అధికారులతో 30 కేసులకు సంబంధించి విచారణను కమీషనర్ నిర్వహించారు. సమాచార హక్కుచట్టం సెక్షన్ 6(1) ప్రకారం ప్రజలు కోరిన సమాచారాన్ని, సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజులలో అందించాల్సిన బాధ్యత ఆయా శాఖల ప్రజా సమాచార అధికారులపై ఉందని ఆయన తెలిపారు. అనంతరం సమాచారహక్కు చట్టం విధులు, పరిధిపై పాత్రికేయుల సమావేశాన్ని కమీషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో ఇవ్వాలని, అలా సకాలంలో సమాచారం ఇవ్వని కారణంగా కమిషన్ నేరుగా. ప్రజలు,ఆయా శాఖల పౌర సమాచార అధికారులతో ఇవాళ జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగా కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని అందించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల కాల వ్యవధిలో సమాచారం ఇవ్వని యెడల, మొదటి అప్పీల్ చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు. 30 రోజుల వ్యవధిలో సమాచారం ఇవ్వని క్రమంలో సెక్షన్ 19 (1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకుంటే మొదటి అప్పిలేట్ అధికారి సమాచారం విచారణ చేపట్టి ఇప్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మొదటి అప్పిలేట్ అథారిటీ ఉండి, పరిష్కారం చేయని యెడల సెక్షన్ 19(3) ప్రకారం రాష్ట్ర సమాచార కమిషనర్ కి దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఇట్టి జాప్యాన్ని తొలగించి,

- మిగతా 2లో

# బుడుగుల గ్రామంలో పోలీసుల ఉచిత వైద్య శిబిరం...

### పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్....

**మణుగూరు,సెప్టెంబర్ 28 (విజయం న్యూస్):** బుధవారం మణుగూరు మండలంలోని మారుమూల గుత్తికోయ గ్రామమైన బుడుగులలో నివాసముంటున్న 30 కుటుంబాల వలస ఆదివాసీలు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న మణుగూరు పోలీసులు బుధవారం అక్కడ ప్రత్యేక వైద్య బృందంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వారికి మందులను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ పాల్గొన్నారు.కనీస రవాణా సౌకర్యాలు కూడా లేని

- మిగతా 2లో








# కోల్డ్ స్టోరేజ్ యజమాన్యంపై హిజ్రాల ముకూమ్మడి దాడి

- దసరా మామూళ్ల పేరుతో బీభత్సం
- భారీగా డబ్బులు డిమాండ్ చేశారంటూ ఆరోపణ
- తీవ్రగాయాలపాలైన స్టోరేజీ సిబ్బంది
- దాడిలో పాల్గొన్న సుమారు 20 మంది హిజ్రాలు
- సంచలనంగా మారిన ఈ సంఘటన
- ఆ దాడికి తెలంగాణ హిజ్రాలకు సంబంధం లేదన్న హిజ్రా సంఘం అధ్యక్షురాలు మేరి

**మధిర, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** దసరా మమూళ్ల పేరుతో హిజ్రాలు బీభత్సం సృష్టించారు. అంతా ఇంతా కాదు.. సుమారు 20 మంది హిజ్రాలు కోల్డ్ స్టోరేజీ సిబ్బందిపై బీభత్సం చూపించారు. దొరికినోళ్లను దొరికినట్లే చితకబాదారు.. బట్టలు ఎత్తి చూపుతూ అసభ్యంగా ప్రవర్తిస్తూ దాడి చేశారు. దీంతో కోల్డ్ స్టోరేజీ సిబ్బంది తీవ్రగాయాలపాలైయ్యారు. ఈ సంఘటన

- మిగతా 2లో

## కోల్డ్ స్టోరేజ్ యజమాన్యంపై
# హిజ్రాల ముకుమ్మడి దాడి

(మొదటి పేజీ తరువాయి)

మధిర నియోజకవర్గంలో బుధవారం చోటు చేసుకోగా, ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలన మైంది.. పూర్తి వివరాల్లోకి వెళ్తే మధిర మండలం ఇల్లందులపాడు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. దసరా మామూళ్ల కోసం కోల్డ్ స్టోరేజీ కోసం 2 సుమారు 20మందికిపైగా హిజ్రాలు వచ్చి సుమారు రూ.25వేలను ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ డబ్బులు ఇవ్వలేనని, నన్ను వదిలేయాలని కోల్డ్ స్టోరేజ్ యజమాని చెప్పడంతో ఆయనపై దురుసుగా మాట్లాడారు.. ఇలా మాట్లాడటం సరైంది కాదని నిలదీస్తుండగా మాటమాట పెరిగి సిబ్బంది ఒకరు చేయిచేసుకునే ప్రయత్నం చేశాడు. దీంతో రెచ్చిపోయిన హిజ్రాలు కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యంపై, సిబ్బందిపై కొంత మంది హిజ్రాలు దాడి చేశారు. అంతా ఇంతకాదు.. దొరికినోళ్లను దొరికనట్లే చితకబాదారు. అక్కడ సిబ్బంది చేతులేత్తి దండం పెడుతున్నప్పటికి హిజ్రాలు వదల్లేదు. చీరలను పేకి ఎత్తి అసభ్యంగా ప్రవర్తిస్తూ, నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతూ సిబ్బందిపై దాడి చేశారు. ఒక యుద్ధవాతావరణమే కనిపించింది. చివరికి గాయపడిన కోల్డ్ స్టోరేజీ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు హిజ్రాలను పంపించారు. కోల్డ్ స్టోరేజీ యజమాన్యం మధిర పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అక్కడ జరిగిన సంఘటనపై సీసీ కెమోరాలను పరిశీలిస్తున్నారు. అయితే ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. కోల్డ్ స్టోరేజీ వ్యాపారులు, హామాలీలు, వర్కర్లు, వ్యాపారులు, రైతులు ఈ సంఘటపై మండిపడ్డారు. ఈఘటనను తీవ్రంగా ఖండించారు.

**స్పందించిన దోమల మేరి**

మధిర లో హిజ్రాలు దాడిని తెలంగాణ హిజ్రాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దోమల మేరీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె



బుదవారం వాయిస్ రికార్డ్ ను సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది తెలంగాణ కు వచ్చి ఇటువంటి చర్యలకు పా లపడుతున్నరని అన్నారు. తాము అటువంటి వాటికి వ్యతిరేఖం అన్నారు..అటువంటి వారి నీ ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రస్తుతం భవాని మాలలో ఉండటం వల్ల మధిర రాలేక పోతున్న మని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ వారు అర్దం చేసుకోవాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అన్నారు. ఎవరో చేసిన తప్పులు కు హిజ్రాలు అందరినీ తప్పు పట్టవద్దని పేర్కొన్నారు. తాము ఎదుర్కొం టున్న ఇబ్బందులు మానవత్వంతో అర్దం చేసుకోవాలి అన్నారు.





## బుడుగుల గ్రామంలో పోలీసుల ఉచిత వైద్య శిబిరం...

(మొదటి పేజీ తరువాయి)

బుడుగుల గ్రామానికి ద్విచక్ర వాహనాలపై వెళ్లి అక్కడి ప్రజల సమస్యలను జిల్లాఎస్పీ అడిగితెలుసుకున్నారు. అనంతరం బూస్టర్ డోస్ వేసుకోకుండా ఉన్న కొంతమందికి స్వయంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషిచేస్తుందనిఅన్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఎల్లప్పుడూ మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. బుడుగుల గ్రామానికి ప్రభుత్వం తరపున ఉన్న అన్ని శాఖల అధికారులతో మాట్లాడి అన్ని రకాల సౌకర్యాలను అతి త్వరలో పోలీసు శాఖ తరపున అందిస్తామని తెలియజేసారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులకు బ్రెడ్ ప్యాకెట్లు,పండ్లు అందించారు. ఈ సీజన్లో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడ గ్రామస్తులతో కలిసి సహపంక్తి విందులో ఎస్పీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కష్టపడి ఏర్పాటు చేసిన మణుగూరు సబ్ డివిజన్ పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ టి.సాయి మనోహర్,మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు,ఏడూళ్ల బయ్యారం సిఐ రాజ గోపాల్, మణుగూరు సిఐ ముత్యం రమేష్,అశ్వాపురం సిఐ శ్రీనివాస్,ఎస్సైలు టి.వి.ఆర్ సూరి,రాజ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

(మొదటి పేజీ తరువాయి)

డి. ఇ. లు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి**

గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంను వారు ప్రారంభించారు. గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సి.సి రోడ్స్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శాసనమండలి సభ్యులు తాతా మధుసుదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, జెడ్పీ చైర్మన్ లింగాల కమాల్ రాజు గారితో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక అనేక గ్రామాలలో మౌళికా సదుపాయాలుతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పంచాయతీలలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు, త్రాగు నీరు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ పలు రంగాలలో ముందుకు వెళ్తుందని, సీఎం కేసీఆర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రం పచ్చదనంతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలనేదే ప్రభుత్వ ఆకాంక్ష అని మంత్రి అన్నారు. ఖమ్మం జిల్లా గతంలో ఎన్నడూ లేని విదంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిధులువిడుదల చేస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ. 338 కోట్లను గ్రామ పంచాయతీలకు, రూ. 130 కోట్లు మున్సిపాలిటలకు విడుదల చేస్తున్నదన్న విషయం గమనించాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లను అందిస్తున్నమని, గ్రామాల్లో ప్రతి గుంటకూ సాగునీరు, ప్రతి ఇంటికీ తాగునీరు, నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ముఖ్యమంత్రి కేసీఆర్ గారి లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారావు, జిల్లా పంచాయితీ అధికారి హరిప్రసాద్, ఎంపి.పి హరిప్రసాద్, జడ్పీ.టి.సి దుర్గ, స్థానిక ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు

## సామాన్యుని చేతిలో వజ్రాయుధం
# సమాచార హక్కు చట్టం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లో చైతన్యం నింపేందుకు, 30 రోజుల కాల వ్యవధిలో సమాచారం అందించే విధంగా కమిషన్ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం జిల్లాకు సంబంధించిన 30 కేసుల విచారణ నిర్వహించి దరఖాస్తు దారులకు కోరిన సమాచారం అందచేసినట్లు ఆయన అన్నారు. ప్రజా ప్రయోజనాలు, శ్రేయస్సు కోసం కోరిన సమాచారాన్ని దరఖాస్తుదారులకు సకాలంలో అందించాలని పౌర సమాచార అధికారులను కమీషనర్ ఆదేశించారు. పౌర సమాచార అధికారులు సెక్షన్ 4(1) బి ప్రకారం 17 అంశాలతో కూడిన సమాచారం కార్యాలయంలో ప్రదర్శించాలన్నారు. సెక్షన్ 4(1) బి నిర్వహణ వల్ల కార్యాలయ విధులు నిర్వహణ, కార్యాలయ సమగ్ర సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. సెక్షన్ 5 (1), 5 (2) ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 లో పౌర సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారిటీల పేర్లు, హెరీదా, ఫోన్ నెంబర్ల వివరాలతో అమలు బోర్డులు ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. ప్రతి పౌర సమాచార అధికారి సమాచార హక్కు చట్టం – 2005 సమాచార రిజిస్టర్ 16 కాలమ్ లతో కూడినది, మొదటి అప్పిలేట్ అథారిటీ 8 కాలమ్ లతో కూడిన రిజిస్టర్లను నిర్వహించాలన్నారు. పౌరులకు సమాచారం అందచేయడం, సత్వర పరిష్కారానికి రాష్ట్ర కమీషన్ చర్యలు చేపడుతూ, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దరఖాస్తుదారులు తెలంగాణ రాష్ట్ర కమిషన్ సెకండ్ అప్పిలేట్ ఆధారిటికి దరఖాస్తు చేస్తే, రాష్ట్ర కమీషన్ మూడు నుంచి ఆరు నెలల లోపే కేసు విచారణ చేపట్టి సమాచారం అందిస్తూ, విజయవంతంగా ముందుకు వెళ్తుందని అన్నారు. కరోనా ఉధృతి లాంటి విపత్కర పరిస్థితుల్లో టెలిఫోనిక్ హియరింగ్ చేపట్టి అనేకమంది దరఖాస్తుదారులకు సమాచారం ఇప్పించడంలో తెలంగాణ కమిషన్ సేవలు అందించిందన్నారు. జిల్లాలో 459 పై చిలుకు కేసులు పరిష్కరించినట్లు ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో 38 వేల కేసుల్లో 30 వేల పైచిలుకు కేసులను పరిష్కరించామన్నారు. సమాచార హక్కు చట్టాలపై ప్రజలను చైతన్యపరుచుటలో మీడియా సహకారం అందించాలని ఆయన కోరారు. సమాచార హక్కుచట్టంపై ప్రజలకు చైతన్య సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు ఎలా ఉపయోగించుకుంటున్నామో, సమాచారహక్కు చట్టాన్ని కూడా అదే తరహాలో సద్వినియోగ పరుచుకోవాలన్నారు. పిర్యాదు దారులను రాజకీయ నాయకులు బెదిరిస్తున్న పరిస్థితి ఉందని విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నట్లు మాకు విషయం తెలిసిందని, ఈ విషయాలపై విచారణ చేస్తున్నామని తెలిపారు. తప్పు చేస్తున్నారని తెలితే కచ్చితంగా చర్యలు ఉంటాయని అన్నారు. భారతదేశంలో ఏ ప్రభుత్వ కార్యాలయమైనా, పంచాయతీలైనా, మున్సిపాలటీలు, నగరపాలకాలైన కచ్చితంగా సమాచారం హక్కు చట్టం ద్వారా వివరాలను తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకునే ప్రతి పౌరుడు కూడా చాలా జాగ్రత్తగా ఏం సమాచారం కావాలో అదే లేఖలో అడగాలని వివరించారు. అధికారులు సమాచారం ఇవ్వలేక పెద్ద మొత్తంలో డబ్బులు అడుగుతున్నారని విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారుడు అడిగిన 30 రోజుల్లో కచ్చితంగా జీరో పెమెంట్ తో సమాచారం అందించాలని సూచించారు. ఇది చట్టంలోనే చెబుతుందన్నారు. పది పేజీలకు కూడా వెయ్యిపేజీలు ఉన్నాయని చెప్పి తప్పించుకుంటన్నవారి వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపిస్తున్నామని తెలిపారు. సమాచార హక్కు చట్టం అంటూ కొందరు లేఖలు అందించి డబ్బుల కోసం అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని విలేకర్లు అడిగి ప్రశ్నకు ఆయన మాట్లాడుతూ సమాచారం తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని, దరఖాస్తు చేసిన వారికి ప్రతి ఒక్క ఉద్యోగి కచ్చితంగా దరఖాస్తు దారుడికి ఇవ్వాల్సిందేనని తెలిపారు. వివరాలు చెప్పాల్సిన విషయాన్ని వదిలేసి డబ్బులు ఎందుకు ఇవ్వాల్సి వస్తుందో..? అర్థం కావడం లేదని, ఇలాంటి వాటిపై కచ్చితంగ నిఘా పెడతామని అన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓ, తహశీల్దార్లు సమాచార హక్కు చట్టం కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మొక్కను అందచేసి స్వాగతించారు.

VTV VijayamTV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం..
ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , య్యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన
అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి
జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్





# వెజ్-నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి

**. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**
**కలెక్టరేట్ భవనంను పరిశీలించిన పువ్వాడ, కలెక్టర్**

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** నగరం వీ.డి. ఓస్ కాలనీలో నిర్మితమవుతున్న వెజ్-నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.ఖమ్మం నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అందుకు తగు చర్యలు చేపట్టారు. ఖమ్మం నగరం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలోప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్- నాన్ వెజ్ మార్కెట్ ను ఆధునాతనంగా నిర్మించనున్నారు. ఖమ్మం నగరంలోని ఖానాపురంలో రూ. 4.50కోట్లు, వీడిఓస్ కాలనీలో రూ.4.50కోట్లతో నిర్మించ తలపెట్టిన సమీకృత వెజ్ - నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను బుధవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి పరిశీలించారు. వీడిఓస్ కాలనీ లోని ఒక్కో మార్కెట్ నకు 2.01 ఎకరాల్లో నిర్మిస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లో 65-వెజ్ స్టాల్స్, 23-ఫ్రూట్ స్టాల్స్, 46 నాన్-వెజ్ స్టాల్స్ మొత్తం 134 స్టాల్స్ తో అన్ని సౌకర్యాలు ఒకే చోట ప్రజలకు కావలసినవి అందుబాటులో ఉండనున్నాయని మంత్రి పువ్వాడ వివరించారు. ఇప్పటికే పనుల్లో తీవ్ర ఆలస్యం అయ్యాయని ఆయా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి కి, సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. రద్దీని నివారించేందుకు మార్కెట్ కు వచ్చే వారికి, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవకాశం ఉన్న అన్ని వైపులా రోడ్డు అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని, ఈ సందర్భంగా మార్కెట్ ప్లాన్ మ్యాపును మంత్రి పరిశీలించి పలు సూచనలు చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి వాడుకలోకి తేవాలని అందుకు పనులు నిర్విరామంగా కొనసాగించాలని అదేశించారు. మంత్రి వెంట సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్, కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, మున్సిపల్ డి.ఇ. లు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

**నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి**

నూతన కలెక్టరేట్ భవననిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రజలకు నాణ్యమైన, సత్వర సేవలు ఒకే దగ్గర అందించాలని, పరిపాలనా సౌలభ్యం కోసం నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవనం నిర్మాణ పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ఎంపీ వద్దిరాజు, రవిచంద్ర, జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్,జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తికి వచ్చాయని, గత నెలలో వచ్చినప్పటికి ఇప్పటికీ పనులలో పురోగతి ఉందని కలెక్టర్, మంత్రికి వివరించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రూ. 44 కోట్లతో 1,69,000 వేల చ.అ. విస్తీర్ణంలో నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. మెయిన్ బిల్డింగ్ ముందు భాగం, సివిల్ పనులు, ఎలక్ట్రిక్ తదితర పనులు పురోగతిలో ఉన్నట్లు, వర్కర్లను పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పలు గదులు ఇప్పటికే ఫ్లోరింగ్ పనులు సైతం పూర్తి అయ్యాయని అధికారులు పేర్కొన్నారు. భవనం మొత్తం తిరిగి విద్యుత్ పనులు, ప్యాన్ల ఏర్పాటు, డ్రైనేజీ, నీటి సరఫరా, పార్కింగ్, టైల్స్, గార్డెనింగ్, గ్రీనరీ స్థలంకు సంబందించిన మ్యాపు పరిశీలించారు. ఇంకా చేపట్టాల్సిన పనులు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. మిగులు చిన్న చిన్న పనులు, విద్యుత్ ఇతర చేపడుతున్న పనులు సమాంతరంగా చేపట్టాలని ఆయన అన్నారు. పనుల్లో మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి, విద్యుత్, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** సాంకేతికతను, సౌకర్యాన్ని జోడించి పునరుద్ధరించబడిన పోలీస్ కాన్ఫరెన్స్ హాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీస్ కమిషనర్ పాత క్యాంపు కార్యాలయం అవరణలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ శిధిలావస్థలో చేరడంతో పునరుద్ధరణ పనులు చేపట్టి పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పోలీస్ శాఖకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి, శాశ్వత ప్రాతిపదికన భవనాల నిర్మిస్తున్నదని అన్నారు. పోలీస్ సేవలు మరింత చేరువ చేసేందుకు, ప్రజావసరాలకు అనుగుణంగా దూరదృష్టితోనే కాన్ఫరెన్స్ హాల్ ను తీర్చిదిద్దారని అన్నారు. శాంతిభద్రతలు సరిగా ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్న దూరదృష్టి కలిగిన నేత సీఎం కేసీఆర్ అని, రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్ల నుంచే పోలీస్ శాఖను బలోపేతం చేసేదిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా శాశ్వత ప్రాతిపదికన పోలీస్ భవనాల నిర్మాణాలను పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చేపట్టిందన్నారు. ఇట్టి పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ శాఖ అంతర్గత ? సమావేశాలు, శాంతిభద్రతలు, నేర సమీక్ష సమావేశాలు, ఫంక్షనల్ వర్టికల్స్ శిక్షణ తరగతులు, వివిధ సంఘాలు, పోలీసు అధికారులతో సమావేశాలు, ఐటి, సైబర్ సెల్ , క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ సమావేశాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ కోసం కాన్ఫరెన్స్ హాల్ ఉపయోగ పడుతుందన్నారు. ,ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , జెడ్పి ర్ పర్సన్ లింగాల కమల్ రాజు, డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం , సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ,పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అడిషనల్డీ సీపీలు డా. షబరీష్, సుభాష్ చంద్ర బోస్ , కుమారస్వామి, ఏసీపీలు రామోజీ రమేష్, అంజనేయులు, భస్వారెడ్డి, వేంకటేశ్, రహెమాన్, ప్రసన్న కుమార్ , రవి, వెంకటస్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**రోడ్డు భద్రత అందరి బాధ్యత**

**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.**

మానవ తప్పిదాల వల్లే దాదాపు 91శాతం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, చిన్నపాటి నియంత్రణతో ఇలాంటి ప్రమాదాల నుండి తప్పించుకునే అవకాశం ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్




కుమార్ అన్నారు. బుధవారం ఆధునీకరించి, పునరుద్ధరించిన పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారుల ప్రమాదాలు గత సంవత్సరంతో పోల్చితే తగ్గాయన్నారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న ప్రమాదాలపై విశ్లేషించి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టేందుకు పోలీసు శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, రవాణా శాఖ, రెవెన్యూ, నేషనల్ హైవే, ఆర్ఎండ్ బీ అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. నగరం నలువైపుల నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం జరుపుతుందని తద్వారా ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో రోడ్డు భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా వేగ నియంత్రికలు, సూచిక బోర్డుల ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ, రాష్ట్ర, ఇతర ప్రధాన రహదారులకు వివిధ గ్రామాలు, ప్రాంతాల నుంచి అనుసంధానం చేసేరోడ్లపై అవసరమైన చోట్ల వేగ నియంత్రికలు నిర్మించాలని, ఫలితంగా వాహన చోదకుడు వేగాన్ని తగ్గించి, చుట్టుపక్కల వాహనాలను గమనించి ముందుకు వెళ్లే అవకాశం వుంటుందని అన్నారు. అదే సమయంలో ప్రధాన రహదారులపై హెచ్చరిక బోర్డులు (సైన్ బోర్డులు), దారి మలుపులను తెలిపే సూచిక బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ లైటు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే సమావేశాలు, ప్రణాళికల ద్వారా ప్రమాదాలను కట్టడికి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రతి మూడు మాసాలకు రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం చేపట్టి, ప్రమాదాల నియంత్రణకై చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత సమావేశంలో గుర్తించిన సమస్యల పై తీసుకున్న చర్యలపై ఈ సమావేశంలో సమీక్షిస్తున్నట్లు ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్, సర్కిల్ పరిధిలో ఏ ఏ చోట్ల బ్లాక్ స్పాట్స్ ఉన్నాయో గుర్తించి, అవి ఏ ఏ రోడ్స్ పై వస్తున్నాయో చూసి, తాత్కాలిక, శాశ్వత నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు.

సమావేశంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, పోలీస్ అధికారులు క్రియాశీలకంగా ఉండి, ప్రమాద ప్రదేశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ గారు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపిలు, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, నేషనల్ హైవే పిడి దుర్గాప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. మాలతి, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యయత్నం చేసిన సుధాకర్ మృతి

- ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన సుధాకర్
- పోలీసుల వల్లనే సుధాకర్ చనిపోయాడని ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులు..?
- న్యాయం చేస్తామని హామినిచ్చిన పోలీసులు..?





**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** ఇటీవలే ఖమ్మం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట ఓ వ్యక్తి ఆత్మహత్యహత్నానికి పాల్పడగా ఆయన బుధవారం చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఓ వివాదం విషయంలో ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోకుండా తిరిగి నాపై తప్పుడు కేసు నమోదు చేసి వేదింపులకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట పురుగులు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సుధాకర్‌ను స్థానికులు, కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వా సుపత్రికి తరలించగా, ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయుకు తరలించారు. రఘునాథపాలెం మండలంలో ఈర్లపూడి గ్రామానికి చెందిన వినుకొండ సుధాకర్ కు ఆగస్టు 28న మరో ముగ్గురుతో భూ విషయంలో గొడవ జరిగింది. దీంతో సుధాకర్ తలకు గాయాలైయ్యాయి. అటు వైపు ఓ మహిళలకు కూడా గాయాలైనట్లు సమాచారం. కాగా ఇరువురు రఘునాథపాలెం పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు సుధాకర్ కు తెలిపారు. కాగా ఇన్ని రోజుల తరువాత బుధవారం సుధాకర్ కు రఘునాథపాలెం నుంచి పోలీసులు పోన్ చేసి మీపై కేసు నమోదైందని చెప్పగా గురువారం రఘునాథపాలెం పీఎస్ కు వచ్చాడు. సుధాకర్ పోలీసులను కలవగా కేసు నమోదైందని చెప్పి లోపల కుర్చో బెట్టడంతో అవమానంగా భావించిన వినుకొండ సుధాకర్ రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు బందువులు తెలిపారు. పోలీసుల వేధింపులు తాళలేక ఆత్మహత్య యత్నం చేశాడంటున్న బంధువులు ఆరోపిస్తున్నారు. కంప్లైంట్ చేసినా పోలీసులు పట్టించుకోకపోగా తమ ను వేధిస్తున్నారని బంధువుల ఆరోపిస్తున్నారు. కాగా వెంటనే సుధాకర్ ను ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యసేవలను పొందుతుండగా బుధవారం సుధాకర్ చనిపోయాడు. దీంతో పోలీసులపై కుటుంబ సభ్యులు ఆరోపణలు వ్యక్తం చేస్తుండగా, స్పందించిన ఖమ్మం పోలీసులు తక్షణమే వారితో మాట్లాడి న్యాయం చేస్తామని హామినిచ్చినట్లు సమాచారం.

# రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న ఆర్టీసీ ఖమ్మం డిపో అధికారులు ఉద్యోగులు

- రాష్ట్ర స్థాయి గుర్తింపుతో ఖమ్మం డిపో ఉద్యోగుల హర్షం.
- సమిష్టి కృషితో పనిచేసాం డిపో ఉద్యోగులందరికీ అభినందనలు: డిపో మేనేజర్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** ఆర్టీసీ ఖమ్మం డిపో అధికారులు,ఉద్యోగుల సమిష్టి కృషి,ఉత్తమ పనితీరుతో రాష్ట్ర స్థాయిలో ఖమ్మం డిపోను అగ్రస్థానంలో నిలిపారు.మంచిగా పనిచేసే స్వభావం కలిగిన ఉద్యోగులు ఖమ్మం డిపోలో ఉన్నారని,ఖమ్మం డిపో విజయంలో భాగస్వాములైన ఉద్యోగుల అందరికీ డిపో మేనేజరు డి.శంకర్రావు అభినందనలు తెలిపారు మంగళవారం హైదరాబాదులోని ఆర్టీసీ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతల అభినందన కార్యక్రమంలో సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వి సి సజ్జనార్ చేతుల మీదుగా పలువురు ఉద్యోగులు తమ అత్యుత్తమ పనితీరుతో అవార్డులు,ప్రశంసా పత్రాలు,అభినందనలు అందుకున్నారు." ఒక గొప్ప మార్పుకు శ్రీకారం" పేరుతో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు ఖమ్మం డిపో మేనేజర్ డి.శంకర్రావు ను కరీంనగర్ జోన్ స్థాయిలో ఉత్తమ డిపో మేనేజర్ గాను,"వందరోజుల ఛాలెంజ్" కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు గాను అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) వి.గౌతమి ను ఖమ్మం రీజియన్ ఉత్తమ ట్రాఫిక్ సూపర్వైజర్ గాను,అక్కౌంట్స్ సెక్షన్ నుండి ఉత్తమ సూపర్ వైజర్ గా ఖమ్మం డిపోకు చెందిన డిప్యూటీ సూపరింటెండెంట్ (ఫైనాన్స్) రాంబాబు లకు మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ ప్రశంసాపత్రాలు ఇచ్చి అభినందించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన ఆర్టీసీ "వందరోజుల ఛాలెంజ్" కార్యక్రమం సందర్భంగా ఏవిధమైన సెలవులు తీసుకోకుండా విధులు నిర్వహించిన కండక్టరు డి.యమున,డ్రైవర్ శోభన్ బాబు మరియు "రాఖీ పౌర్ణమి రోజు" అత్యధిక ఆధాయం సాధించినందుకు గాను కండక్టర్లు ఏ.రజిత, జి.శాంత కుమారి,కె.రాజేష్, డ్రైవర్లు ఎం.యస్.నారాయణ, ఎం.కృష్ణ, డి.ఆర్.బాబు మరియు డీజిల్ ఆయిల్ పొదుపులో అత్యుత్తమ పనితీరు కనబరిచిన పి.సంపత్ కుమార్, అత్యుత్తమ పనితీరుతో గ్యారేజి లో విధులు నిర్వహించిన మెకానిక్ సునీల్ తదితర ఖమ్మం డిపో ఉద్యోగులకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ కళాభవన్ లో ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.ఖమ్మం డిపో అధికారులు, ఉద్యోగులకు రాష్ట్రస్థాయి అవార్డులు రావడం సంతోషంగా ఉందని,ఎండి సజ్జనార్ గారి చేతుల మీదుగా అవార్డులు,ప్రశంసా పత్రాలు స్వీకరించి ఖమ్మం డిపోకు విచ్చేసిన డిపో మేనేజరు,అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్), ఇతర ఉద్యోగులకు బుధవారం అపూర్వమైన స్వాగతం పలికిన ఖమ్మం డిపో సూపర్వైజర్లు,వివిధ విభాగాల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ,అభినందనలు తెలియజేశారు.






# వరిపొలాలను పరిశీలించిన ఏవో వాణి

**కూసుమంచి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** కూసుమంచి మండలం లోని రాజుపేట గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులును గమనించడం జరిగిందని, ఈ తెగులు ఆశించిన వరి పైరు యొక్క ఆకులు అంచుల వెంబడి పసుపు రంగులో వంకర టింకర గీతల మాదిరిగా ఏర్పడి పైనుండి కిందకు ఎండిపోతాయని, ఈ తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు మరియు ప్లాంటమైసిన్ 0.4 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ఉల్లికోడు కూడా గమనించటం జరిగింది దీని నివారణకు ఫిప్రోనిల్ మందు లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్ చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.





# బొమ్మ కళాశాలను సందర్శించిన రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్

- హాస్టల్ ను పరిశీలించి అభినందించిన కమీషనర్

**ఖమ్మం, సెప్టెంబర్ 28:** బుధవారం రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్ టెమ్రిస్ బొమ్మ కళాశాలను సందర్శించి వార్డెన్స్ అవగాహన సమావేశంలో పాల్గొన్నారు. ఫుడ్ పాయిజనింగ్ నుండి విద్యార్థులను ఎలా రక్షించుకోవాలనే విషయంపై చేపట్టిన అవగాహన సమావేశానిక వసతి గృహ సంక్షేమ అధికారులు, కుక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ మాట్లాడుతూ, స్కూల్ పిల్లలే దేశ భవిష్యత్తు అని అన్నారు. ఉపాధ్యాయులు, పిల్లలపై తల్లిదండ్రుల వలె శ్రద్ధ వహించాలన్నారు. తాను గిరిజన సంక్షేమ హాస్టళ్లలో, ప్రభుత్వ కళాశాలలో చదివినట్లు ఆయన తెలిపారు. తరగతి గదులు పరిశీలించి, చాలా చక్కగా, కార్పోరేట్ స్కూళ్ల వలె డైనింగ్ రూమ్, స్టోర్ రూమ్, కిచెన్ రూమ్ అన్ని వసతులు ఉన్నాయని అన్నారు. తాను చదివే రోజుల్లో ఈ వసతులు లేవని, ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి, అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని, ఉన్నత లక్ష్యంతో మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కృష్ణా నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, ఆర్ఎల్సి అరుణ కుమారి, విజిలెన్స్ అధికారులు జేమ్స్, సీతారాములు, కళాశాల ప్రిన్సిపాల్ సీతామాహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక పోరాటాలకు వేదికగా ఖమ్మం నగరం

- కార్మిక వ్యవసాయ కార్మిక ఐక్యత ముందుకు సాగాలి
- సిఐటియు రాష్ట్ర కమిటీ నాయకులు ఎర్ర శ్రీకాంత్, బండి రమేష్

**ఖమ్మం, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** డిసెంబర్ 5, 6, 7 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగుతున్న వ్యవసాయ కార్మికుల మూడవ రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయడం ద్వారా భవిష్యత్తు వ్యవసాయ కార్మిక పోరాటాలకు ఖమ్మం నగరం



వేదికగానుందని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక వర్తక సంఘం కార్యాలయంలో నాయకులు భూక్య శ్రీనివాసరావు అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల నిర్వహణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ మహాసభలు జయప్రదం లో కార్మిక వర్గం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా నాయకులు బండి రమేష్ మాట్లాడుతూ మహాసభలు జయప్రదం కావడం అని అంటే భవిష్యత్తులో వ్యవసాయ రంగాన్ని పరిరక్షించుకోవడం, రైతాంగం, వ్యవసాయ కార్మిక వర్గం, కార్మిక వర్గం మొదలగు అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ మహాసభలో నిలవనున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో అనేక అభ్యుదయ వామపక్ష భావాలకి వేదికగా నిలిచి మహాసభలు నిర్వహించిన చరిత్ర ఉందని, ఖమ్మం ప్రజలకు ఆదరించిన ఘనత కూడా ఉందని పేర్కొన్నారు. ఈ మహాసభలలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ పినరన్ విజయన్ తో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ రాష్ట్ర నాయకత్వం తెలంగాణ అన్ని జిల్లాల నుండి ప్రతినిధి వర్గం హాజరుకానున్నట్లు తెలిపారు. మహాసభలో జయప్రదంలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సమావేశంలో టియుడిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి తుషాకుల లింగయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ వివిధ ప్రజా సంఘాల నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, నంద్ర ప్రసాద్, కొమ్ము శ్రీను, అంగిరేకుల నరసయ్య, నందిగామ కృష్ణ, బండారు యాకయ్య, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, పత్తిపాక నాగ సులోచన, బండారు వీరబాబు, షేక్ హిమామ్, శీలం వీరబాబు, బజ్జూరి రమణారెడ్డి, పోతురాజు జార్జి తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న పువ్వాళ్ళ

- కోలాటమేసిన దుర్గప్రసాద్, రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న దేవి నవరాత్రుల ఉత్సవాల బతుకమ్మ ఉత్సవాలలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. కోరట్లగూడెం గ్రామంలో దేవినవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి తీర్థప్రసాదాలు సేకరించారు. అనంతరం బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మవేడుకలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, రాయల నాగేశ్వరరావు హాజరైయ్యారు. వారితో కలిసి కోలాటమాడారు. అనంతరం వారిని కోరట్ల గూడెం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు రేగూరి వాసవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చలకూర నాగరాజు, జెర్రిపోతుల అంజని, యడవల్లి నాగరాజు తదితరులు హాజరైయ్యారు.

## ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ కె.మమత

**కల్లూరు రూరల్ సెప్టెంబర్28 (విజయం న్యూస్):** కల్లూరు మండలం తూర్పు లోకవరం గ్రామం లో పశువర్ధక శాఖ,పశుగానా భివృద్ధి సంస్థ ఉచిత పశువైద్య శిబిరంని డాక్టర్ కే మమత ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 28 పశువు ల కు గర్భకోష వ్యాధి చికిత్స,18 దూడలకు నత్తల నివారణ మందు తాగించడం జరిగిం ది,14 పశువులకు జనరల్ చికిత్స చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోని రైతును ఉద్దేశిం చి మమతా మాట్లాడుతూ! ఈ కాలంలో దోమ కాటు ఎక్కువగా ఉండటం వలన పశువులకు పాల దిగుబడి తగ్గే అవకాశం ఉంది.రైతులు దోమతెర లాంటివి ఏర్పాటు చేసుకోవాలి పాడి పశువుని వర్షాకాల సీజన్లో బురదలో ఉంచకుండా మంచి ప్రదేశాల్లో ఉంచుకోవాలి ఈ సీజన్లో పశువులు ఎక్కువగా ఎదకొస్తుంటా యి పశువు తీగ వేసిన వెంటనే పశువైద్య సిబ్బందికి గాని,గోపాల్ మిత్రుడు గాని తెలియ జేయాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాధాకృష్ణ,గోపాలమిత్ర సూపర్వైజర్ టి.వెంకటేశ్వర్లు,గోపాల్ మిత్రులు బి.విజయకుమార్, కే.అప్పారావు,ప్రసాద్, వెంకటేశ్వర్లు,రవి,శివ పాల్గొన్నారు.



## నామ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి 5 సిమెంట్ రోడ్లకు రూ.25 లక్షలు మంజూరు

- ఎంపీ నామకు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు

**ఖమ్మం, సెప్టెంబర్ 28 :** టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తన పార్లమెంటరీ నియోజకవర్గ నిధులు ( ఎంపీ ల్యాడ్స్) నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట, చంద్రుగొండ, దమ్మపేట మండలాలల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి పంపిన ప్రతిపాదనలకు పరిపాలనపరమైన ఆమోదం లభించిందని ఎంపీ క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.మొత్తం 5 పనులకు సంబంధించి రూ.25 లక్షలు మంజూరు చేయడం జరిగింది.అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలోని మూడు సిమెంట్ రోడ్లు ఎస్సీ ప్రాతినిధ్యం ఉన్న గ్రామాలకు మంజూరు కాగా, ఒక సిమెంట్ రోడ్డును ఎస్టీ ప్రాతినిధ్యం ఉన్న గ్రామానికి మంజూరైంది. మరో రోడ్డును జనరల్ ప్రాతినిధ్యం ఉన్న గ్రామానికి మంజూరు చేయడం జరిగింది. అశ్వారావుపేట మండలం దిబ్బగూడెం, చంద్రుగొండ మండలం తుంగారం.దమ్మపేట మండలం మందలపల్లి, మల్కారం గ్రామాలకు ఈ సిమెంట్ రోడ్లు మంజూరయ్యాయి. ఒక్కో రోడ్డుకు రూ. 5 లక్షలు చొప్పున 5 సిమెంట్ రోడ్లకు కలిపి మొత్తం రూ.25 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది.

తమ మారుమూల గ్రామాలకు అడగ్గానే సిమెంట్ రోడ్లను తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి మంజూరు చేయించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఎంపీ నామ నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంబంధించిన గ్రామాలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి, ఎంపీ గారు సిమెంట్ రోడ్లు మంజూరు చేయించడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు

## తెలంగాణ రాష్ట్రానికి మరో అవార్డు..హర్షం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ..

- దేశంలో అత్యధికంగా మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ఇంటింటికీ నల్లాల ద్వారా శుద్ధి చేసిన మంచి నీటిని అందిస్తున్న ఎకైక రాష్ట్రంగా కేంద్రం గుర్తింపు.
- శుద్ధి చేసిన మంచినీటిని అందిస్తున్న అద్భుత ఫలితాలు సాధించిన రాష్ట్రం తెలంగాణ.
- లేఖ పంపిన నేషనల్ జల్ జీవన్ మిషన్ అడిషనల్ సెక్రెటరీ మరియు మిషన్ డైరెక్టర్ వికాస్ శీల్.
- అక్టోబర్ 2వ తేదీన రాష్ట్రానికి ఈ అవార్డును అందజేయనున్న రాష్ట్రపతి.



**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న అనతికాలంలోనే ముఖ్యమంత్రి కేసీఅర్ పాలనలో ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు యావత్ భారత దేశాన్ని ఆకట్టుకున్నయని, అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమలు చేస్తున్న మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా శుద్ధిచేసిన స్వచ్ఛమైన త్రాగునీరు పథకానికి జల్ జీవన్ మిషన్ గుర్తించడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.
దేశంలో అత్యధికంగా మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ఇంటింటికీ నల్లాల ద్వారా శుద్ధి చేసిన మంచి నీటిని అందిస్తున్న ఎకైక రాష్ట్రంగా కేంద్రం గుర్తింపు లభించిందని అన్నారు. ప్రతి ఇంటికి శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేయాలని తలచిన ముఖ్యమంత్రి కేసీఅర్ గారు వేల కోట్లు ఖర్చు చేసి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీరు అందిస్తు అద్భుత ఫలితాలు సాధించిన రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. ఈ మేరకు నేషనల్ జల్ జీవన్ మిషన్ అడిషనల్ సెక్రెటరీ మరియు మిషన్ డైరెక్టర్ వికాస్ శీల్ రాష్ట్రానికి లేఖ పంపారని వివరించారు. అక్టోబర్ 2వ తేదీన ఈ అవార్డును రాష్ట్రపతి స్వయంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తెలంగాణకు మంచినీటి సరఫరాలో పలు అవార్డులు రివార్డులు వచ్చాయని ముఖ్యమంత్రి కేసీఅర్ చిత్తశుద్ధితో చేపట్టిన కార్యక్రమంకు గుర్తింపు లభించడం గర్వకారణమన్నారు. దేశంలో 100% ఇంటింటికీ నల్లాల ద్వారా మంచినీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా గుర్తింపు రావడం, 100% ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా తెలంగాణకు గుర్తింపు వచ్చిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణలో రాష్ట్రానికి వివిధ కేటగిరీలలో మరో 13 అవార్డులు లభించాయని, ఈ అవార్డులను కూడా అక్టోబర్ 2వ తేదీననే రాష్ట్రపతి చేతుల మీదుగా రాష్ట్రం అందుకోనున్నదన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోనే దాదాపు రూ.300 కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నామని అన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు : సిపిఐ నేత పోటు

- భగత్ సింగ్‌కు ఘన నివాళి

**ఖమ్మం, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** నూనుగు మీసాల ప్రాయంలోనే రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్సింగ్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి




పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ చూపిన మార్గం సదా అనుసరణీయమని భగత్సింగ్ స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం పోరాడితే నేడు లౌకిక వాద పరిరక్షణ, మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. భగత్ సింగ్ 115వ జయంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో భగత్సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం ఉన్నంత కాలం భగత్సింగ్ ప్రజల మదిలో ఉంటారని ఆయన ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్తు తరాలను సైతం పోరాటాల వైపు నడిపిస్తుందన్నారు. ఆయన ధైర్య సాహసాలు, పోరాట పటిమకు బ్రిటిష్ ప్రభుత్వమే నివ్వెరపోయిందని ప్రసాద్ తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు పూర్వం ఉన్న పరిస్థితులు ఇప్పుడు దేశంలో పునరావృతమవుతున్నాయని స్వేచ్ఛా స్వాతంత్ర్యల కోసం మరోమారు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లౌకిక రాజ్యాంగా పేరొందిన భారతదేశంలో ఇప్పుడు లౌకిక వాదం ప్రమాదంలో పడిందని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సైతం మార్చేందుకు మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. మత ఉన్మాదానికి వ్యతిరేకంగా దేశ ఐక్యత, పరిరక్షణే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని అదే భగత్సింగు ఇచ్చే సరైన నివాళి అని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎసి జానిమియా, సిద్దినేని కద్దకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, జామ్లా, జ్వాలా నర్సింహారావు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాద పార్టీలను తరిమికొట్టాలి - పొడకంటి రాంబాబు

బహుజన కమ్యూనిస్టు పొలిటికల్ సెంటర్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 115వ జయంతి నిర్వహించి చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు. బుధవారం ఖమ్మం హవేలీ కేంద్రంలో భగత్ సింగ్ 115వ జయంతిని నిర్వహించారు ఈ సందర్భంగా బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ ఈ దేశంలో మతోన్మాద పార్టీలను భగత్ సింగ్ స్ఫూర్తితో తరిమికొట్టాలని ఈ దేశ బానిస సంకెళు తెంచేందుకు తన ప్రాణాన్ని ఎలాగైతే అర్పించాడో నేడు మతోన్మాద పార్టీలను తరిమికొట్టేందుకు దేశ ప్రజల సిద్ధం కావాలని మతోన్మాదం కులన్మాదం అగ్రకులాల ఆధిపత్యం పై యువకులు ప్రశ్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ నాయకులు బానోత్ కిషన్ నాయక్ గొర్రెల మేకల సహకార సంఘం డోలు దెబ్బ జిల్లా అధ్యక్షులు బారి మల్సూర్ బహుజనపొలిటికల్ సెంటర్ జిల్లా నాయకులు జి. కోటేశ్వరరావు, న0గారాబేరి జిల్లా అధ్యక్షులు బానోత్ బద్రునాయక్ ,తండాఉపేందర్, మాధవరావు, సతీష్ తదిరులు పాల్గొన్నారు

## "చేప పిల్లల పంపిణీ"

**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 28 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలంలో ఎంపీడీవో కార్యాలయం లో పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మత్స్యకారుల ఎదుగుదల కోసం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం తిరుమల పాలెంమండలంలో ఉన్న అన్ని సొసైటీలకు గ్రామపంచాయతీ చెరువులకు సరఫరా చేశారు మండలంలోని అన్ని సొసైటీలకు చాప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి ఆంజనేయులు, ఎంపీడీవో జయరాం నాయక్, తిరుమలాయపాలెం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న, సర్పంచ్ భాష బోయిన శైలజ, మత్స్యకారులు అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# కోలాటమాడిన మంత్రి పువ్వాడ

- అంగరంగ వైభవంగా నానే బియ్యం బతుకమ్మ సంబరాలు
- బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మంత్రి పువ్వాడ దంపతులు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 4వ రోజు నానే బియ్యం బతుకమ్మ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి.. కార్పోరేషన్‌లోని 4, 21, 48, 50, & 58వ డివిజన్లలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ & టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ పాల్గొని మహిళలతో కలిసి కోలాటం ఆడారు. అనంతరం బతుకమ్మ



సంబరాలలో భాగంగా ఆయా డివిజన్ లలో ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి వారికి “పువ్వాడ కానుక” లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ఆడబిడ్డలందరు సుఖసంతోషాలతో, ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నారని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటున్న మహిళలకు, చిన్నారులందరికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి, ఆళ్ళ నిరీషా రెడ్డి, తోట గోవిందమ్మ, రాపర్తి శరత్, దొరెపల్లి శ్వేత తదితరులు అన్నారు.

# ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



**ఏన్కూరు, సెప్టెంబర్ 28(విజయం న్యూస్):** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఏన్కూరు, టిఎల్ పేట, తిమ్మరావుపేట, బిఆర్ పురం, జన్నారం, నాచారం తదితర గ్రామాల్లో చిన్నారులు, మహిళలు బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా జరుపుతున్నారు. రంగు రంగు పూలను పేర్చి వాడి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఉత్సవాలను జరుపుతున్నారు. నవరాత్రి ఉత్సవాలను సైతం ఘనంగా జరుపుతున్నారు.

# పీఠాధిపతిని కలిసిన విశ్వబ్రాహ్మణులు

**ఏన్కూరు, సెప్టెంబర్ 28(విజయం న్యూస్):** జిల్లా కందిమల్లయ్యపల్లెలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పీఠాధిపతి వీరంబోట్లయాచార్యు



లను సాయంత్రం ఏన్కూరు మండల విశ్వబ్రాహ్మణులు పలువురు కలిశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ ఏన్కూరులోని బ్రహ్మంగారి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని తప్పక అందిస్తానని విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడకంటి పాపయ్య చారి, పలువురు విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ప్రకటన దురదృష్టకరం

- చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్టులు తీసుకురండి
- టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం సెప్టెంబర్ 28:** కేంద్రం తెలంగాణ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని టీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ గురించి ఎన్నో సార్లు పార్లమెంట్లో చర్చించి కేంద్రాన్ని ఎండగట్టానని అన్నారు. 16,17వ లోక్ సభలో బయ్యారం ఉక్కు కర్మాగారం గురించి మాట్లాడడమే కాకుండా స్వయంగా ప్రధానిని, కేంద్ర మంత్రులను కలిసి, మాట్లాడడం జరిగిందని, లెక్కకు మించి లేఖలు కూడా రాశారని నామ స్పష్టంచేశారు. అయినా కేంద్రంలో కదలిక లేకుండా పోయిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా తెలంగాణ పట్ల కక్షతో తీవ్ర వివక్షత చూపిస్తుందన్నారు. ఎట్టా ఎగ్గొట్టాలనే చూస్తుందే కాని ఎట్టా ఇవ్వాలనే విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. మంత్రిగా తెలంగాణకు ప్రాజెక్టులు తీసుకురావాల్సిన కిషన్ రెడ్డి ఈ విధంగా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. కేంద్ర మంత్రిగా ఉండి బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ రాదని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. పునర్విభజన చట్టంలో బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తామనే ఒప్పందం ఉందని ,ఇప్పుడు మాట తప్పి ఇవ్వలేమని చెప్పడం కరెక్ట్ కాదని అన్నారు. ఇలా చేయడమంటే తెలంగాణపై కుట్రలో భాగమేనని నామ పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కాకూడదు... తెలంగాణ ప్రజలు అభివృద్ధి కాకూడదు... వారికి ఎటువంటి ప్రాజెక్టులు నిధులు ఇవ్వకూడదనే కుట్రలో భాగంగానే ఈ విధంగా కేంద్రం వ్యవహరిస్తుందని అన్నారు. కాలికి వేస్తే మెడకు..మెడకు వేస్తే కాలికి వేసి తెలంగాణపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్టులు తీసుకొచ్చి ఇక్కడ మాట్లాడాలని నామ సూచించారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా గుజరాత్ తరలించారని, ఇప్పుడు బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీని కూడా ఏర్పాటు చేయకుండా కుంటిసాకులు చెబుతున్నారని నామ పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా చేసిన చట్టాలకు దిక్కులేకుండా పోతుందన్నారు. బీజేపి కుటిల నీతికి పరాకాష్టగా మారిందన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు గురించి ఆ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేసిందన్నారు. కానీ ఇప్పుడు 8 ఏళ్ల తర్వాత ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యంకాదని మాట్లాడడం తెలంగాణ ప్రజల్ని మోసం చేయడమేనని అన్నారు.

# కాంగ్రెస్‌కు షాకిచ్చిన మున్నూరుకాపులు

- రాజకీయ పదవులలో తక్కువ చూపు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ
- పీసీసీ డెలిగేట్ పదవుల్లో మాకేందుకు ప్రాధాన్యత ఉండదు
- మాకు ఏపార్టీ సముచిత స్థానం కల్పిస్తాదో వారివెంటే మేము
- విలేకరుల సమావేశంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** ఎన్నో ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఆర్థికంగా,రాజకీయంగా ఎన్నో మున్నూరు కాపు కుటుంబాలకు చెందిన కార్యకర్తలు రోడ్డున పడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా మున్నూరుకాపు లు నిర్మాణంగా ఏర్పడ్డాము. కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యవర్గం లో మున్నూరుకాపులను తక్కువ చూపు చూస్తూ, పదవులు కేటాయించకపోవడం బాధాకరమని మున్నూరుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ హొటల్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్నూరుకాపు సంక్షమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శెట్టి రంగారావు,ఖమ్మం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పార నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మున్నూరుకాపు కు చెందిన జనాభా 25 శాతం కలిగి ఉండి, ఓటు బ్యాంకు ఉన్న మామ్ములను ఏ పార్టీ ఐతే తక్కువ చూపు చూస్తదో, ఆ పార్టీకి వచ్చే ఎన్నికలలో మా సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.అదే కాంగ్రెస్ పార్టీ 1981 నుంచి 84 మధ్యలో రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, మున్సిపల్ చైర్పర్సన్‌గా కూడా రాజకీయ పగ్గాలు చేపట్టిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.కొత్తగూడెం లో మున్నూరుకాపు కు చెందిన ఎడవల్లి కృష్ణ కు మాత్రమే అవకాశం ఇచ్చారని తెలిపారు.టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మున్నారుకాపు కు చెందిన వద్దిరాజ్ రవిచంద్రకు ఎంపీ సీటు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



మున్నూరుకాపులకు ఎంపీ వద్దిరాజ్ రవి చంద్ర ఐకాన్ అన్నారు. ఎవరైతే మా సామాజిక వర్గానికి పెద్ద పీఠ వేస్తారో, వారి వెంట మేము ఉంటామని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమ్మయ్య,సెక్రెటరీ కనిశెట్టి నర్సయ్య, మున్నారుకాపు జిల్లా కార్యదర్శి కనిశెట్టి విజయ్ కుమార్,ఖమ్మం టౌన్ అధ్యక్షులు మదూరి పూర్ణ చందర్ రావులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు యెడ్లపల్లి సంతోష్ చౌదరిని కలిసిన “పిడమర్తి రాజేష్”

**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 28 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెడ్లపల్లి సంతోష్ చౌదరి నీ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించిన పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల యువజన కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రాజేష్, ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, తనయుడు రాహుల్ గాంధీ, భారత్ జోడో పాదయాత్రలో భాగంగా దేశం మొత్తం పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసు తెలుసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే నాయకులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ కోసం కష్టపడాలని సూచించారు పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో యువజన కాంగ్రెస్ను బలోపేతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం మహేష్ యాదవ్, యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ సైదేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు



### శ్రీరాంపురం కాలనీలో

# మెడికల్ క్యాంపు ఏర్పాటు

**. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆదేశాల మేరకు ఏర్పాటు**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 28(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామమైన కొత్త శ్రీరాంపురం కాలనీలో బుధవారం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది ఈ మెడికల్ క్యాంపు పాల్వంచ డిఎస్పి సత్యనారాయణ, పాల్వంచ సీఐ నాగరాజు బూర్గంపాడు ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో మొరంపల్లి పి హెచ్ సి డాక్టర్ స్పందన,వారి బృందం శ్రీరాంపురం కాలనీ లోని సుమారు 200 మంది ఆదివాసి గిరిజనులకు ఉచిత వైద్యం అందించి వారికి కావలసిన మందులను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పాల్వంచ డిఎస్పి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉంటూ వైద్యానికి ఇబ్బంది పడుతూ ఉంటారని మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఐపిఎస్ మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని శ్రీరాంపురం కాలనీ ఆదివాసిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఐపిఎస్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామమైన కొత్త శ్రీరాంపురం కాలనీలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది ఈ మెడికల్ క్యాంపు



పాల్వంచ డిఎస్పి సత్యనారాయణ,పాల్వంచ సీఐ నాగరాజు బూర్గంపాడు ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో మొరంపల్లి పి హెచ్ సి డాక్టర్ స్పందన వారి బృందం శ్రీరాంపురం కాలనీ లోని సుమారు 200 మంది ఆదివాసి గిరిజనులకు ఉచిత వైద్యం అందించి వారికి కావలసిన మందులను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పాల్వంచ డిఎస్పి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉంటూ వైద్యానికి ఇబ్బంది పడుతూ ఉంటారని మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఐపిఎస్ మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని శ్రీరాంపురం కాలనీ ఆదివాసి గిరిజన లందరూ హాజరై ఈ ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకున్నందుకు చాలా సంతోషం అన్నారు అదేవిధంగా మీకు భద్రాద్రి జిల్లా పోలీస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని విద్య వైద్యం నీటి సరఫరా అన్ని రంగాల్లో మీకు సహాయం చేయడానికి భద్రాద్రి పోలీస్ ముందు ఉంటుందని హామీ ఇచ్చినారు అదేవిధంగా యువత చెడు మార్గంలో నడవదని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్టయితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచన ఇచ్చినారు. ఈ సందర్భంగా శ్రీరాంపురం ఆదివాసీ గిరిజనలందరూ ఇంత మారుమూల ప్రాంతంలో ఇంత పెద్ద ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినటువంటి జిల్లా పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామకృష్ణ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.గిరిజన లందరూ హాజరై ఈ ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకున్నందుకు చాలా సంతోషం అన్నారు. అదేవిధంగా మీకు భద్రాద్రి జిల్లా పోలీస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని విద్య వైద్యం నీటి సరఫరా అన్ని రంగాల్లో మీకు సహాయం చేయడానికి భద్రాద్రి పోలీస్ ముందు ఉంటుందని హామీ ఇచ్చినారు అదేవిధంగా యువత చెడు మార్గంలో నడవదని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్టయితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచన ఇచ్చినారు. ఈ సందర్భంగా శ్రీరాంపురం ఆదివాసీ గిరిజనలందరూ ఇంత మారుమూల ప్రాంతంలో ఇంత పెద్ద ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినటువంటి జిల్లా పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామకృష్ణ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ముచ్చర్ల పంచాయతీ కార్మికుడి పై దాడి

**కామేపల్లి సెప్టెంబర్28 (విజయం న్యూస్):** మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో మల్టీ పర్పస్ వర్కర్గా పనిచేస్తున్న అనంత రాములు(40)పై అదే గ్రామానికి చెందిన వేముల పెద్ది రాజు అనే వ్యక్తి మద్యం సేవించి దుర్భాషలాడుతూ బుధవారం దాడి చేశాడు. పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో దాడి చేయడం పట్ల మండల పంచాయతీ వర్కర్ల సంఘం నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని లేనియెడల తాము మండల వ్యాప్తంగా విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. అనంతరం కామేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



# కనకదుర్గమ్మ సేవలో సింగరేణి ఏరియా జిఎం దంపతులు

**అమ్మవారిని దర్శించుకున్న సింగరేణి ఏరియా జిఎం శ్రీ జి వెంకటేశ్వర్ రెడ్డి సునీత రెడ్డి దంపతులు.**

**మణుగూరు రూరల్ సెప్టెంబర్ 28(విజయం న్యూస్):** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఓసి 2 లో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ శుభకృత్ నామ సంవత్సర దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మూడవరోజు అమ్మవారు శ్రీ గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు .ఉదయం సహస్రనామ పూజ, సహస్రనామాలతో కుంకుమార్చన, నీరాజన, మంత్ర పుష్పములు, అమ్మవారికి సమర్పించారు. ఏరియా జిఎం శ్రీ జి వెంకటేశ్వర్ రెడ్డి శ్రీమతి సునీతా రెడ్డి దంపతులు బుధవారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. లక్ష్మీపతి గౌడ్, ప్రాజెక్ట్ మేనేజర్ మాలోత్ రాముడు లీల దంపతులు, ఎస్ ఓ యం దండమూడి రాంబాబు, గుర్తింపు సంఘం నాయకులు వి ప్రభాకర్ రావు, జిఎం జి వెంకటేశ్వర రెడ్డి సునీత రెడ్డి దంపతులకు ఆలయ ప్రాంగణం లో ఘనంగా స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ , హరి చరణ్ చార్యుల మంత్రోచ్ఛారణలతో , మామిడి తోరణాల అందమైన అలంకరణతో ఓసి 2 లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కుల మతాల కతీతంగా పీకే ఓ సి ఉద్యోగుల భాగస్వామ్యంతో ప్రతి సంవత్సరం ఓసి 2 లో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు కూడా అమ్మవారిని దర్శించుకోవడం మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. దసరా ఉత్సవాల నిర్వహణకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. తమకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆ అఖిలాండేశ్వరి తమను తమ వారిని నిత్యం కాపాడుతుందని కార్మికుల ప్రగాఢ విశ్వాసం. దసరా ఉత్సవాలు



విజయవంతం చేయటం కోసం అన్ని విధాలుగా సహకరించాలని ఉద్యోగులను భక్తులను ఆలయ కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, మాలోత్ రాముడు లీల దంపతులు, దండమూడి రాంబాబు, ప్రభాకర్ రావు, రక్షణ అధికారి ఎం లింగబాబు, సురేష్ మదార్ సాహెబ్, పి సాయినాథ్, నామా వెంకటేశ్వరరావు,ఆలయ కమిటీ సభ్యులు సిహెచ్ అశోక్, ఎన్ సి హెచ్ పవన్ కుమార్, అర్జునరావు, కాళ్ళ సత్యనారాయణ, పి హనుమంతు లింగయ్య, బత్తుల కృష్ణ, ఎస్ జానకి ప్రసాద్, రవి కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తుడుం దెబ్బ సభను జయప్రదంచేయండి

- **రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి..ప్రచార కార్యదర్శి అలెంకోటి...**

**భద్రాచలం, సెప్టెంబర్ 28 (విజయం న్యూస్):** బుధవారం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ భద్రాచలం గిరిజన భవన్ లో తలపెట్టిన సదస్సు నీ జయప్రదం చేయాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి.అరుణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి ముక్తి ,రాజు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆలెం,కోటి, కార్యదర్శి కోడెం,వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు



సనప, కోటేష్ ఆదివాసి యువ నేత సోయం,కన్నరాజు లు పిలుపునిచ్చారు. లంబాడీలను ఎస్టీల నుండి తొలగించే వరకు మా పోరాటం ఆగదు అని అన్నారు. 43 సంవత్సరాలుగా అక్రమంగా, ఆర్టికల్ 342 కి వ్యతిరేకంగా ఎస్టీ లలో కొనసాగుతున్న, ఆదివాసీల రిజర్వేషన్ లు పూర్తిగా దోచుకు తింటున్న కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పందన లేదు అన్నారు. వలస లంబాడీలు తెలంగాణ ఆదివాసీలను దోచుకు తింటున్న ఓటు బ్యాంక్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాజకీయ పార్టీ లు సొల్లు కరుస్తు చట్ట వ్యతిరేక పాలన చేస్తున్నాయి అని అన్నారు.పోలవరం ప్రాజెక్ట్ కాపర్ డ్యాం వలన తెలంగాణ లో ఈ ఏడాది వరదల్లో ఆదివాసి ప్రాంతాలు జల విధ్వంసం లో కూరుకు పోయాయి అని మానవ మృగాల వేటల ఉంది ప్రభుత్వాల తీరు అన్నారు, కనీసం సర్వే కూడా పారదర్శకంగ లేదు అని ఈ ఏడాది వరదల్లో వందల గ్రామాలు మునిగాయని అన్నారు అసలు నివేదికలు ప్రభుత్వాలు బయట పెట్టడం లేదు అని అన్నారు.

పోలవరం ఎత్తు తగ్గించటం కోసం పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు. ఈ దేశం లో ఆదివాసి రాష్ట్ర పతి ఉన్న, 5 వ షెడ్యూల్ పై సంపూర్ణ అధికారం కలిగిన రాష్ట్ర పతి తన భూభాగం లో 6000 చదరపు కిలోమీటర్లు 200 పైచిల్కు షెడ్యూల్ గ్రామాలు జలసమాధి అవుతున్న సోయి లేకుండా ఉంది అన్నారు, రాష్ట్ర షెడ్యూల్ భుబాగలపై సంపూర్ణ అధికారం కలిగిన గవర్నర్ పర్యటన వర్ష కాల టూర్ ల ముగిసింది తప్ప ఆదివాసీలకు ఉపయోగం లేదు అన్నారు. ఈనెల 30 న జరిగే సదస్సు నీ అందరూ విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గేల.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజులుగా మౌన దీక్ష చేస్తున్న స్వప్న

**ససేమీరా అంటున్న ప్రేమికుడు**

**స్వప్నకు మద్దతుగా! గ్రామస్తులు- చలించని అధికారులు**

**కల్లూరు సెప్టెంబర్ 28(విజయం న్యూస్):** తన ప్రేమను గెలిపించు కోవడం కోసం వారం రోజులుగా ప్రియుడు ఇంటి ముందు మౌనదీక్ష చేస్తున్న ప్రియురాలకు చుక్కెదురైంది. ఐదు సంవత్సరాల తన ప్రేమను అపహిస్తూ, పెళ్లి చేసుకోనంటే చేసుకోనంటూ ప్రియుడు నిరాకరిస్తున్నాడు. గ్రామస్తులు అమ్మాయికి అన్యాయం చేయొద్దంటూ సర్దుబాటు చేసే ప్రయత్నం చేస్తున్నప్పటికీ వారి మాటలు పెడ చెవుని పెడుతున్నాడే తప్ప, తాను పట్టిన కుందేలుకు నాలుగే కాళ్లన్నట్లు వ్యవహరిస్తు న్నాడు.ఎన్ని రోజులైనా దీక్ష వీడేది లేదంటూ ప్రేయసి అంటుంది. మహిళలపై జరుగుతున్న అన్యాయం,అక్రమాల కోసం పుట్టిన మహిళ ఉద్యమ సంఘాలు స్పందించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.వారం రోజులుగా నాకు న్యాయం చేయండంటూ దీక్ష చేస్తున్న మాడుగుల స్వప్నకు మహిళా సంఘాలు ఎటువంటి హామీలు ఇచ్చాయి...? విషయం తెలుసుకున్న మహిళా సంఘాలు ఎలా



స్పందించాయి..? ఓ మహిళకు అన్యాయం జరుగుతున్న మహిళా సంఘాలు ఏం చేస్తున్నాయి?పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు.పలువురి సలహా మేరకు కేసు పెట్టండంటున్నప్పటికీ కేసు కాదు,న్యాయం కావాలి.నా ఐదు సంవత్సరాల ప్రేమకు సమాధానం కావాలంటూ దీక్షగా కూర్చున్న... అధికారులు సైతం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించటంతో ఏం జరుగు తుందోనని అర్థం కాని అయోమయ పరిస్థితిలో అధికారులు ఉన్నారనేది మండలంలో హాట్ టాపిక్గా మారింది. మహిళా సంఘాల చొరవతోనే ఆమెకు న్యాయం జరుగుతుందనే ది సామాన్య ప్రజల ఆలోచన.దానికి తోడు అధికారులు అండగా నిలబడితే తగిన న్యా యం చేయొచ్చని భావిస్తున్నారు.ఇకనైనా మహిళా సంఘాలు స్పందించి ఆమెకు న్యాయం జరిగేంత వరకు నిష్పక్షపాతంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందని మండల ప్రజలు సూచిస్తున్నారు.ఏది ఏమైనాప్పటికీ ఆమెకు సరైన న్యాయం జరగాలని ఆశిద్దాం.



## రేగా కాంతారావుని మర్యాద పూర్వకంగా కలిసిన దానూరి శ్రీనివాస్

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 28(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్రా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసిన కే.ఎన్ టీవీ పినపాక నియోజకవర్గ రిపోర్టర్ దానూరి శ్రీనివాస్.ఈ సందర్భంగా రేగా ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో చుక్కపల్లి బాలాజీ, గోనెల నాని, ప్రసన్న తదితరులు పాలుగోన్నారు

## టిఆర్ఎస్ పార్టీలో చేరికలు...

మణుగూరు, సెప్టెంబర్ 28, (విజయం న్యూస్): బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు & భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బుధవారం నాడు అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,



టిఆర్ఎస్ పార్టీలో చేరారు, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు గారు మాట్లాడుతూ. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుకున్నారని తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ గారి పరిపాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు, సీఎం కేసీఆర్ గారు నిత్యం పేద ప్రజల రైతులు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారు అని అన్నారు, గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన ఇంతటి అభివృద్ధి ఇలాంటి పరిపాలన చేసిన సీఎం ఎవరు లేరని ప్రజలు గ్రహించి సీఎం కేసీఆర్ చేసే అభివృద్ధికి ప్రజల ఆనందాన్ని తెలుపుతున్నారని అన్నారు.

## అవార్డు గ్రహీతను సన్మానించిన ప్రభుత్వ విప్...

మణుగూరు, సెప్టెంబర్ 28(విజయం న్యూస్): హోటల్స్ మేనేజ్మెంట్ విషయంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి బెస్ట్ అవార్డు పొందిన లక్కా లక్ష్మీనారాయణ( వేణు రెస్టారెంట్)ను బుధవారం పినపాక ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్, టిఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా




కాంతారావు ఘనంగా సన్మానించారు. పూలమాలలు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పిటిసి పోశం నర్సింహా రావు మణుగూరు హోటల్స్ అసోసియేషన్ నాయకులు సామ సామా వెంకటరెడ్డి శీలం వీరన్న గడ్డం మల్లికార్జున్ శంకర్ డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సత్యశోధకు సమాజ్ 149వ జయంతి

- మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల,మత దురహంకార దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం.
- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి.

మణుగూరు సెప్టెంబర్ 28 (విజయం న్యూస్): మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో దోపిడీకి సాధనంగా ఉపయోగపడుతున్న నిచ్చెన మెట్ల కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి పిలుపునిచ్చారు. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మణుగూరు మండలం, రామానుజవరం గ్రామంలో న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోదక్ సమాజ్ 149వ ఆవిర్భావ దినోత్సవం. పురస్కరించుకుని కుల రక్కసి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోరా రవి పాల్గొని మాట్లాడుతూ... 1873 సెప్టెంబర్ 24న మహాత్మా జ్యోతిబాపూలే సత్యశోదక్ సమాజ్ ను స్థాపించి భూస్వామ్య ఆధిపత్య వర్గాలకు నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ ఒక సాధనంగా ఉపయోగ పడుతుందని భావించి, దానికి వ్యతిరేకంగా, కుల నిర్మూలన కోసం మహాత్మ జ్యోతిరావు పూలే పోరాడారన్నారు. శ్రామిక ప్రజానీకాన్ని దోపిడీ చేయడానికి బ్రాహ్మణీయ వ్యవస్థ ఏర్పాటు చేసిందే కుల, వర్ణ వ్యవస్థ అని దుయ్యబట్టారు. నేడు హిందూ ఫాసిజం ముసుగులో దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాదం, కులోన్మాదాన్ని, సామాజిక అసమానతలను రెచ్చగొడుతుందన్నారు. కులాన్ని, మతాన్ని రాజకీయం చేస్తూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. అతి దుర్మార్గంగా దేశభక్తిని సైతం రాజకీయం చేస్తున్నారన్నారు. కులాంతర



వివాహాలు చేసుకుంటున్న వారిపై నిత్యం దాడులు, పరువు హత్యలు , కుల దురహంకార దాడులు పెరిపోతున్నాయన్నారు. కుల రహిత, వర్గ రహిత సమాజం కోసం ప్రజలు చైతన్యవంతంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కుల రక్కసి నిర్మూలనే కర్తవ్యంగా నేటి యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏ హై కె ఎం ఎస్) మణుగూరు మండల కార్యదర్శి బొల్లం సైదులు, ఏఐకేఎంఎస్ అశ్వాపురం మండల నాయ కులు పావురాల లాలయ్య, పురం బిక్షం , సాధిని సీతయ్య , మలికంటి రమేష్, తోటకూరి కోటయ్య, జూపల్లి ముత్తయ్య , బొల్లం పెద్దమదార్, తాటి పుల్లయ్య , పోతన బోయిన కోటయ్య , తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 115వ జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 28(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక లోని కపర్తి భవన్లో భగత్ సింగ్ 115వ జన్మదిన వేడుకలు ఏఐవైయఫ్ నాయకులు జహీర్



అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సిపిఐ మండల కార్యదర్శి మువ్వ వెంకటేశ్వరావు, పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భగత్ సింగ్ లాంటి వీర యోధుడు పుట్టడం మన దేశానికి ఎంతో గర్వకారణమని అన్నారు. విద్యా, వైద్యం, సమానత్వం, స్వేచ్ఛ కోసం పోరాడిన భగత్ సింగ్ మన మధ్య లేకపోయినా అతని ఆశయ సాధన కోసం యువత ఉద్యమించాలని కోరారు. తెల్లదొరల నుండి దేశాన్ని రక్షించిన భగత్ సింగ్ ఇప్పుడు లేడు కనుక దేశాన్ని దోచుకుంటున్న నల్ల దొరల పాలన నుండి భారతదేశాన్ని కాపాడే బాధ్యత భగత్ సింగ్ వారసులైన యువత మీద ఉందని తెలిపారు.ఆ దిశగా యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్ 1907వ సంవత్సరం అక్టోబర్ 28వ తారీఖున కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించారు.భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పార్లమెంట్ మీద బాంబు దాడి చేసిన కేసులో భగత్ సింగ్ కు ఉరిశిక్ష విధించారు.క్షమాభిక్ష కోరితే ఉరి తప్పిస్తామని బ్రిటీష్ అధికారులు తెలిపిన నా దేశ సార్వభౌమత్వాన్ని నా దేశ ప్రజల పౌరుషాన్ని మీ కాళ్ళ వద్ద తాకట్టు పెట్టనని 23 సంవత్సరాల వయసులో ఉరితాడుని ముద్దాడిన మహనీయుడు భగత్ సింగ్ అని కొనియాడారు. మహనీయులను చంపగలవేమో గాని వారి ఆదర్శాలను మాత్రం చంపలేరు అని అన్నారు.భగత్ సింగ్ అంటే ధైర్యానికి ప్రతిరూపం.

ధీరత్వానికి మారుపేరు. నవతరానికి స్ఫూర్తివిప్లవ వీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు ఎండి సాజిత్, ప్రజానాట్యమండలి కళాకారుడు రాము,అఖిలభారత యువ జన సమైక్య సారపాక బాధ్యులు పేరాల సుమంత్, కుమార్,మోహన్ రావు, శ్రీరాములు,కుమార్, శ్రీరామ్,ఎస్కే జలీలు,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ జయంతి వేడుకలు

మణుగూరు: సెప్టెంబర్ 28 (విజయం న్యూస్): భారత స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించి బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రించిన భారత విప్లవ స్వతంత్ర ఉద్యమకారుడు భగత్ సింగ్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ అన్నారు. సెప్టెంబర్ 28 భగత్ సింగ్ జయంతి సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలంకరణ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ లాంటి వారి కృషి ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, అటువంటి వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు అందజేయాలని దానికోసం ముఖ్యంగా యువత కృషి చేయాలని అన్నారు. ఆదర్శనీయమైన స్వాతంత్ర ఉద్యమకారుల్లో భగత్ సింగ్ కీలకమైన వారని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపత్ రాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారిని కాల్చినందుకు భగత్ సింగ్ ను ఉరితీశారని,



అతను ఉత్తరదాయిత్వం భారత స్వాతంత్ర్య సిద్ధికి పోరాడేలా భారత యువతను ప్రేరేపించిందని అన్నారు. స్వాతంత్ర ఉద్యమకారులను స్మరించుకుంటూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 41వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు


**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 28(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ %ఆ%ఆర్ పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికి 41వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో పాల్గొన్నవారు జే ఏ సి కమిటి కన్వీనర్ కె.వి రమణ ప్రధాన కార్యదర్శి గ్రామర్ శ్రీనువాసరావు, తోకల లక్ష్మయ్య,దిలీప్ కుమార్, మహిళా కమిటి సభ్యులు కుంజా వెంకటరమణ,బర్ల నాగమణి,ఎస్కే గౌస్య బేగం తదితరులు.దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ బి బ్లాక్ నాయకురాలు బర్ల నాగమణి, పూలపల్లి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా వెంకట్ నారాయణ,బాగే వెంకటరావు,ఉసిల్ల భరత్, పోలుకొండ ప్రభాకర్,మాజీ జెడ్పిటిసి భూపల్లి నరసింహారావు,సిపిఎం పార్టీ నాయకులు రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# హృదయం పదిలం- మన ఆరోగ్యం - మన చేతుల్లోనే

## (వరల్డ్ హార్ట్ డే సందర్భంగా...)

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 28(విజయంన్యూస్):** ముందు లక్షణాలేవీ కనిపించకుండా అకస్మాత్తుగా చిన్న వయసు లేదా మధ్య వయసులోనే హార్ట్ టాక్ తో మన తోటి ఉద్యోగులు, స్నేహితులు, బంధువుల్లో ఎవరో ఒకరు మరణించడం మనం చూస్తునే వున్నాం. పాశ్చాత్య దేశాల కంటే మనదేశంలోనే ఈ గుండె జబ్బుల వృద్ధిరేటు



ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగించే విషయం.30 నుండి 50 ఏళ్ల మధ్య వయసులో ప్రతి నిమిషానికి నలుగురు గుండె జబ్బుతో చనిపోతున్నారని అంచనా. దీనికి గల కారణాలు, నివారణా మార్గాల గురించి ఒకసారి విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది.

**గుండె జబ్బులు పెరగడానికి కారణాలు :**

1. మారుతున్న జీవన శైలి
2. స్తబ్దమైన యాంత్రిక జీవనం
3. నగరీకరణ
4. పెరిగిన మానసిక ఒత్తిడి
5. సమయపాలన లేని ఆహారం
6. బి.వి., షుగరు, అధిక బరువుల మీద అదుపులేక పోవడం
7. క్రమం తప్పని వైద్య పరీక్షలని నిర్లక్ష్యం చేయడం.
8. వాడాల్సిన మందుల విషయంలో అపోహ కలిగి ఉండటం.
9. వ్యాయామం దైనందిన జీవితంలో ఓ భాగం అని తెలుసుకోలేక పోవడం..

**నివారణ ఎలా ?**

1. ఆహారం : ఈ పూట కోసం ఈరోజు కోసం కాదు, రేపటి కోసం తినాలి. అంటే రేపటి ఆరోగ్యం కోసం ఈరోజు ' తినాలి అన్నట్టు ఆహారం తీసుకోవాలి.
సమతుల్యాహారాన్ని తీసుకోవాలి. కొంచెం కొంచెం ఎక్కువసార్లు తినాలి.
పళ్లు, కూరగాయలు, పీచు పదార్థాలు, ఆకుకూరలు, తృణ ధాన్యాలు సమృద్ధిగా తినాలి.
ఉప్పు, మాంసం, స్వీట్లు, పాల పదార్థాలు తగ్గించుకోవాలి. క్రొవ్వు కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారం తక్కువగా తినాలి.
ఒమెగా-3 ఫాటీ ఆసిడ్స్ ఉన్న చేప, అవిశ, నువ్వులు ఎక్కువగా తీసుకోవచ్చు.

2. ఒత్తిడి మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా, ప్రాణాయామం, ఆటలు సృజనాత్మకతలని అభ్యసించాలి.
జీవితం పట్ల సమస్యలపట్ల సానుకూల దృక్పథంతో వుండాలి.

**3. వ్యసనాలు:** ధూమపానం పూర్తిగా మానేయాలి. కొత్తగా అలవాటు చేసుకోకూడదు.
గుట్కా, పాన్ పరాగ్, జర్దాల జోలికి వెళ్లకూడదు.
మద్యపానం దుష్ఫలితాల గురించి వైద్య సలహా పొందాలి.
వ్యసనాల నుండి వ్యాపకాల వైపు మళ్లాలి.

**4. బి.వి. / షుగరు:**
బి.పి. షుగరు ఎప్పుడూ అదుపులో వుంచుకోవాలి.
క్రమం తప్పని వైద్య పరీక్షలు, వైద్య సలహాలు పొందుతూ ఉండాలి.

**5. అధిక బరువు**
బరువు పెరగకుండా, తీసుకునే ఆహారంపై నియంత్రణ,వ్యాయామంపై శ్రద్ధ ఉండాలి.

**6. వైద్య గణాంకాలు తెలుసుకోవాలి.**
కొన్ని అంకెలు, కొన్ని వైద్య గణాంకాల గురించి అవగాహన కలిగి ఉండాలి.
పరగడుపు షుగరు 'వంద' లోపు ఉండాలి.
దయాస్టాలిక్ బిపి 'వంద' లోపు ఉండాలి.
చెడు కొలెస్టరాల్ (యల్.డి.ఎల్) "వంద" లోపు ఉండాలి..
ట్రైగ్లిజరైడ్స్ (టి.జి.యల్.) "నూటయాభై" లోపు ఉండాలి.
బాడీ మాస్ ఇండెక్స్ (బి.యం.ఐ.) - 23.5కి దగ్గరగా ఉండాలి.
రోజుకు 45 నిమిషాలు, 4-5 కిలోమీటర్లు నడవాలి.
పొట్ట చుట్టుకొలత మగవాళ్లలో 90 సెం.మీ, ఆడవాళ్లలో 80 సెం.మీ. కంటె తక్కువగా ఉండాలి.
రోజుకి ఉప్పు 2300 మిల్లీ గ్రాములు వరకు తిన్నా ఫరవాలేదు..
మంచి కొలెస్టరాల్ (హెచ్.డి.యల్.) 40 కంటే ఎక్కువ ఉండాలి.
లైపోప్రోటిన్ (ఎ) 20 కంటే తక్కువగా ఉండాలి.

7.20/75 (Know your Drugs):
బి.పి, షుగర్ మాత్రలే కాకుండా
కొలెస్టరాల్ మాత్రలు - స్టాటిన్ 20 మి.గ్రా.
ఆంటీ ప్లేట్లెట్ మాత్రలు - ఆస్ప్రిన్ 75 మి.గ్రా. గురించి వైద్యుణ్ని సంప్రదించి అవగాహన పెంచుకోవాలి. ఎందుకంటే గుండె జబ్బు, పక్షవాతం లాంటి జబ్బుల నివారణలో ఇవి చాలా ముఖ్యమైన మాత్రలు.

**8. ఛాతీలో నొప్పి వచ్చినప్పుడు ఏం చేయాలి?**
ఏంజైనా గుండె రక్తనాళాలు మూసుకుపోయి రక్తసరఫరా తగ్గిపోవడం వల్ల ఛాతిలో వచ్చే నొప్పిని ఏంజైనా అంటారు.
**లక్షణాలు:** ఛాతిలో బరువుగా,మంటగా వున్న నొప్పి వెనుక వీపులోకి, గొంతులోకి, భుజం మీదకి పాకడం. ఆయాసం కళ్లు తిరగడం, చెమటలు పట్టడం, కడుపులో ఎసిడిటీ మంటలా ఉంటుంది.

**ఏం చేయాలి?**
దగ్గర్లో ఉన్న వైద్యుణ్ని సంప్రదించాలి.ఛాతిలో నొప్పి వచ్చిన తరువాత గంట సమయాన్ని గోల్డెన్ అవర్" (సువర్ణ ఘడియ) అంటారు.ఈ సమయంలో ఎంత త్వరగా వైద్య సహాయం అందితే అంత త్వరగా కోలుకుంటారు. 80% గుండెనొప్పి పేషెంట్ ని ప్రాణాపాయం నుండి తప్పించవచ్చు.
108ని, బంధుమిత్రుల్ని ఎలర్ట్ చేయాలి.
సార్బిట్రేట్, ఆస్ప్రిన్, స్టాటిన్ మాత్రల్ని వెంటనే అందించాలి.

9. CPR (Cardio - Pulmonary Resuscitation) : ఛాతి నొప్పితో పేషంట్ అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు ఛాతి మధ్యలో అరచేతితో పలుమార్లు నొక్కుతూ, మధ్య మధ్య నోటితో నోటిలో గాలి ఊదాలి. తలవెనక్కి పెట్టి గడ్డాన్ని పైకి ఉంచాలి. కాళ్ల క్రింద ఎత్తుపెట్టాలి..

గర్భంలో తల్లి కడుపులోనే మొదలవుతుంది నీ హృదయ స్పందన అవిశ్రాంతంగా, నిరంతరాయంగా నీ మెదడులోని ప్రతి నరానికీ, నీ శరీరంలోని ప్రతి కణానికీ ప్రాణ వాయువుని పంపిస్తూనే వుంది. ప్రతి స్పందనగా, ప్రతిఫలంగా మనమేమివ్వాలి?
మంచి ఆలోచనల మెదడుని.. మంచి కార్యాచరణల శరీరాన్నీ......

- డా. ఎ.వి.గిరిసింహారావు.
**సీనియర్ మెడికల్ ఆఫీసర్,**
**ఆర్టీసి వైద్యశాల,ఖమ్మం.**







# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు

- **మోటార్ వెహికల్ ఇన్స్ స్పెక్టర్ జయపాల్ రెడ్డి**

**చంద్రుగొండ సెప్టెంబర్ 28(విజయం న్యూస్):** ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం మోటార్ వెహికల్ ఇన్స్ స్పెక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని విజయవాడ, జగదల్పూర్, జాతీయ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేని వాహనాలను, సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. అలాగే పలు వాహనాలకు జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో తిరిగే వాహనాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్, సి బుక్, ఉండాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించడం ద్వారా ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆ ప్రమాదంలో చనిపోయిన వ్యక్తులకు ఎలాంటి ఇన్సూరెన్స్ లు వర్తించవన్నారు. కొంతమంది వాహనదారులు రాష్ట్ర అనుమతులు తీసుకోకుండా రాష్ట్రం లోకి ప్రవేశిస్తున్నారని. అలాంటి వాహనాలు ప్రమాదానికి గురైనప్పుడు అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు రవాణా చేసే వస్తువులకు ఎలాంటి ఇన్సూరెన్స్ వర్తించవన్నారు. ప్రభుత్వ ఆదేశాన్ని ఉల్లంఘించి వాహనదారులు రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వారి వాహనాలు సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# మన పథకాలు దేశానికే ఆదర్శం

- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**
- **కాంగ్రెస్ బిజెపి పార్టీల నుంచి టిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు**

**బూర్గమపహాడ్, సెప్టెంబర్ 28(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామం ఎస్సీ కాలనీ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ బిజెపి పార్టీల నుంచి సుమారు 150 కుటుంబాలు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరారు,వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆహ్వానించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుల వివిధ పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతున్నదని అన్నారు, ప్రధానమంత్రి మోడీ పాలనలో దేశం అన్ని రంగాలలో వెనకబడిపోతుంది అన్నారు.ప్రస్తుతతరుణంలో సీఎం కేసీఆర్ సేవలు దేశానికి ఎంత అవసరమని ప్రజలు మనసారా ఆశీర్వదించాలని కోరారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు రైతు బీమా ఇస్తున్నారని అన్నారు.వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇస్తుంటే కేంద్రం మాత్రం మోటార్లకు మీటర్లు పెట్టాలని కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు.తెలంగాణ సర్కార్ కార్పొరేట్ దాఖానాలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలను తీర్చిదిద్ది పేదలకు వైద్య సేవలను అందిస్తుందని,కెసిఆర్ కిట్టు ద్వారా మగ బిడ్డ జన్మిస్తే రూ.12 వేలు, ఆడబిడ్డ జన్మిస్తే రూ.13 వేలు అందిస్తున్నారు అన్నారు, తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్షని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో మిషన్ భగీరథ పథకాన్ని ఏర్పాటుచేసి విజయవంతంగా అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతున్నదన్నారు. ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందించాలని సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటింటికి రక్షిత మంచినీరు అందిస్తున్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రు.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది అలా అందించిన ప్రభుత్వ సహకారంతో 30 రకాల వివిధ వ్యాపారాలను చేసుకుని జీవితంలో ఎదగాలన సంకల్పంతో తోడ్పాటు ను అందించేందుకు తగు చర్యలు తీసుకుంటుందన్నారు, బిజెపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాలు ఏంటి సంక్షేమ పథకాల అమలు చేయడం లేదన్నారు బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం నమ్మొద్దు అన్నారు, ప్రధానమంత్రి మోదీ ముస్త పథకాలన్నీ ఎత్తువేయాలని ప్రాణాన్ని తయారు చేస్తున్నారని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ఉచితాలు బందు చేయాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

